# సామాన్యుల పరిచయ వ్యాసాలు



కందుకూరి రమేష్ బాబు

# సామాన్యుల
# పరిచయ వ్యాసాలు

కందుకూరి రమేష్ బాబు

ప్రచురణ: ఏప్రిల్, 2005
ప్రతులు: 1,000
వెల: వ్యక్తుల కోసం. రూ.10/-
సంస్థలు, లైబ్రరీల కోసం: రూ.60/-
విదేశాల వెల: 5 డాలర్లు
అట్ట రూపకల్పన: అక్బర్
ముద్రణ: నవ్య ప్రింటర్స్, హిమాయత్‌నగర్, హైదరాబాద్

ఈ పుస్తకంలోని ఒకటి రెండు వ్యాసాలు మినహా, మిగతా వ్యాసాలన్నీ ఆదివారం ఆంధ్రజ్యోతి సంచికలో 20 అక్టోబర్ 2002 నుంచి 4 జూలై 2004 వరకు 'సామాన్యశాస్త్రం' శీర్షికలో ప్రచురితమయ్యాయి. వాటిని తిరిగి పుస్తకరూపంలో తెచ్చుకోవడానికి అనుమతించిన ఆంధ్రజ్యోతి మేనేజింగ్ డైరెక్టర్ వేమూరి రాధాకృష్ణగారికి, సంపాదకులు కె.రామచంద్రమూర్తి గారికి, ఫీచర్స్ ఎడిటర్ వసంతక్కకి, ఖదీర్‌కు, డి.టి.పి.ఆపరేటర్ రఘురామయ్యకు హృదయపూర్వక కృతజ్ఞతలు. ఇక, చేయితిరిగిన నా మిత్రుడు, ఫీచర్ రైటర్ సాంబుకు, అద్భుతమైన బద్ధక కలం యాకూబ్‌కు, నాగసుందరి, జ్యోతి, కిరణ్మయిల సందడికి, అక్బర్, లేపాక్షిల నిశ్శబ్దానికి, స్కానింగ్ సెక్షన్ మిత్రుల ఆయాసానికి, ఆంధ్రజ్యోతిని బయటినుంచి నిరంతరం చురుకుగా ఉంచే రెండు టీ బంకులకూ ఈ పుస్తకం తెస్తున్న సంతోషాన్ని పంచుతున్నాను.

# కోళ్ల మంగారం
# మరి కొందరు


| | | |
|---|---|---|
| 0. | శంకర్ | 01 |
| 1. | విజయ | 07 |
| 2. | గర్భ నిరోధ్ | 13 |
| 3. | అల్తాఫ్, ఖలీల్ | 21 |
| 4. | తూర్పాటి కృష్ణ | 27 |
| 5. | ఆదిల్, రబ్బాని | 33 |
| 6. | కోళ్ల మంగారం | 43 |
| 7. | విజయరామ్ | 55 |
| 8. | రమణారెడ్డి | 61 |
| 9. | కొలచల చంద్రశేఖర్ | 69 |
| 10. | గుడికాడి చిన ఐలయ్య | 77 |
| 11. | సత్య శ్రీనివాస్ | 87 |
| 12. | సుభాని అలియాస్ శైలి | 95 |
| 13. | మల్లెల సుధాకర్ | 103 |
| 14. | కాపు రాజయ్య | 107 |
| 15. | మేఘరాజ్ అగర్వాల్ | 119 |
| 16. | కుసుమ రాజయ్య | 127 |
| 17. | జెల్లి మధు | 135 |
| 18. | గుండా ఆంజనేయులు అలియాస్ పాపర్ | 141 |

కోళ్ల మంగారం గురించి మొదట చెప్పింది వంశీ. మంగారం పేరుతో వస్తున్న ఈ పుస్తకం అట్టమీది ఫోటోలు తీసింది కూడా వంశీయే.

మొదటి అట్టమీది ఫోటో గుడికాడి చిన ఐలయ్యది. ఇతను సికింద్రాబాద్ గణేష్ టెంపుల్ వద్ద ఫుట్‌పాత్‌పై నివసిస్తాడు. ఉదయాన్నే ట్రాఫిక్‌ను అదుపు చేసేందుకు తనంతట తానుగా సిద్ధమవుతాడు. సరిగ్గా ఆ సమయంలో తీసిన ఫోటో ఇది. ఆయనపై రాసిన వ్యాసం 77వ పేజీలో ఉంది.

ఇక, చివరి అట్టమీది ఫోటో ఒక విషాద సన్నివేశం. ఇతడు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వద్ద ఉండే ఓ బిక్షగాడు. ఆయనకు సిగరెట్ కుతి! ఏం చేస్తాడు! స్టేషన్ ఎదురుగా ఉన్న ఓ ఇరానీ హోటల్ ముందు మోకాళ్లమీద కూచొని, పదుగురు తాగి పారేసిన సిగరెట్టు పీకలను వెలుగిస్తూ నిరాశను పారదోలుతుంటాడు. ఒక చేతిలో నిప్పు ఆరిపోని సిగరెట్టు, మరోచేతిలో అది ఆరిపోకముందే అంటించుకునేందుకు రెడీగా మరో సిగరెట్టు పీక. సరిగ్గా ఈ స్థితిని కెమెరాలో బంధించినప్పటి ఫోటో ఇది. కోపం, నిస్సహాయత, బేలతనం కలగలసి ఆయనలా చూస్తున్నాడు. ఈ పుస్తకంలో అనుమతి లేకుండా వాడిన ఫోటో ఇదొక్కటే. ఆయనకు నా క్షమాపణలు.

అన్నట్టు, నేను రాసిన ప్రతి వ్యాసానికీ నా వెంట తిరిగి చక్కటి ఫోటోలు తీసిపెట్టిన ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్లు రాజు, రజనీకాంత్, మురళి, నారాయణ, బాలస్వామి, చీఫ్ ఫోటోగ్రాఫర్ రమేష్‌లకు ధన్యవాదాలు చెప్పుకోకుండా ఉండలేను. ఫీచర్స్ జర్నలిజాన్ని బతికించేది ఫోటోయే అని నా భావన.

## ఒకని ప్రశంస

పత్రికల్లో పనిచేసే జర్నలిస్టులకు అబద్ధాలు రాసి లేక నిజాలు పాతేసి నాలుగు డబ్బులు సంపాదించుకునే అవకాశం వుంటుంది. అలాగే మాయమర్మాలు లేకుండా ఉద్యోగం చేసుకుంటూ తమకు ఆసక్తి వున్న అంశాలపై ప్రమాదరహితమైన పరిశోధనలు చేసి యదార్థ జీవితాన్ని ఆవిష్కరించవచ్చు. పెద్ద పెద్ద లక్ష్యాలతో పెద్ద పెద్ద పనులకు తెలివైన వారిని ఎడిటర్లు పురమాయిస్తుంటారు. అమాయకపు పనుల మీద కొందరు చిన్న వారిని పంపుతూ కూడా వుంటారు. అలాంటి ఒక చిన్నవాడు మనసుకు నచ్చిన రీతిలో సంపాదించిన జీవిత శకలాలు ఇందులో వున్నాయి.



కాచిగూడ చౌరస్తాలో మార్క్ టైలర్స్ షట్టర్‌పై కోళ్ల మంగారం వేసిన పెయింటింగ్. ఫోటో: రజనీకాంత్.

రాజులమీద, రాచకుటుంబాల మీద, తెగబలిసిన కలవారి మీదా మాత్రమే రష్యాలో సాహిత్య సృష్టి జరుగుతున్న వేళ నికొలాయ్ గొగోల్ అనే ఆసామి ఒక పేద గుమాస్తా చలికోటు మీద ఒక కథ రాశాడు. సామాన్యులు కూడా కథా వస్తువులు కాగలరని రష్యా రచయితలకు అంత వరకూ తెలీదు. అందువల్లనే యావత్ రష్యన్ సారస్వతం కూడా గొగోల్ గ్రేట్‌కోట్ నుంచే పుట్టిందని డాస్టోవిస్కి అప్పట్లో ప్రకటించాడు. దినపత్రికల్లో  మహానుభావుల జీవితాల మీదా, చలోక్తుల మీదా, చమత్కారాల మీదా, గొప్పవారి జీవితాల మీదా రకరకాల ఆర్టికల్స్ రావడం రివాజు. అట్టి దినపత్రికల్లో తోపుడుబళ్ళ వాళ్ళ మీదా, ఫుట్‌పాత్ నివాసుల మీదా, జోక్స్ పుస్తకాలు రాసే వాళ్ల మీదా రాయడం జర్నలిస్టుల సామాజిక దృష్టిలో వచ్చిన మార్పుకు సంకేతం. ఇలాంటి పని ఇంతకు ముందు కూడా జరగలేదని కాదు. ఇరవై ఏళ్ళ క్రితం ఈనాడులో రావూరి భరద్వాజగారు ఇట్టి పని చేశారు. అంతకు ముందు అనేక తెలుగు పత్రికల్లో అపుడపుడూ అనేక మంది రాశారు. కానీ కందుకూరి రమేష్ బాబుకు వారికీ కొంత తేడావుంది. ఇతనికి ఇది నచ్చిన పని.

ఇర్వింగ్ వాలెస్ అనే వాణిజ్య రచయిత వారానికి ఆరు రోజులు డబ్బుల కోసం రాసి, ఏడో రోజున తనకు నచ్చిన విషయాలమీద రాసేవాడు. అలాంటి రాతల్ని 'సండే జంటిల్మన్' పేరుతో ఒక పుస్తకం కింద వేశాడు. నాకు అది చాలా నచ్చింది. ఆయనకు డబ్బులు సంపాదించి పెట్టిన మిగిలిన అన్ని పుస్తకాలూ కలిపినా ఆ ఒక పుస్తకానికి సమానం కాదని నా అభిప్రాయం. నచ్చిన విషయం మీద రాసిన రాతలు వేరే కారణాలతో రాసిన వాటికన్నా తప్పక బాగుంటాయి. కందుకూరి రమేష్‌బాబు రాసుకున్న ఈ జీవిత చిత్రాలు ఆ కారణం వల్లనే చాలా హాయిగా, ఆసక్తికరంగా వున్నాయి.

నెమలి మీద ఎంత ఆసక్తికరంగా, అందంగా రాయవచ్చో ఊరపిచ్చుక మీద కూడా అంతే బాగా రాయవచ్చు. కాకపోతే రాయడం రావాలి. ఆ పని ఇష్టం కావాలి. 'ఆంధ్రజ్యోతి' పత్రికవారు రమేష్ బాబుకు ఇష్టమైన విషయాల మీద రాయడానికి అనుమతి ఇవ్వడం రమేష్ బాబు అదృష్టం కింద లెక్క.

పుస్తకం చిన్నదీ, ముందుమాట పెద్దదీ అని ఎవరైనా వెక్కిరిస్తారేమోనని ఎక్కువ రాయడం లేదు. ఇది నాకు నచ్చింది. రమేష్ ఇది బాగా రాశాడు.

-కె.ఎన్.వై.  పతంజలి

టెన్త్ ఫెయిలైతే
మాస్

ఈ పుస్తకం వస్తోందని చెప్పడానికి వెళితే
అతడు లేడని తెలిసింది.



## 0.
## శంకర్

బిల్ క్లింటన్ హైదరాబాద్ వచ్చినప్పుడు భిక్షగాళ్లను, ఫుట్‌పాత్ వాసులను నగర శివార్లకు తరిమారు. శంకర్‌ను కూడా తరిమారు. తలలో నాలుకలా మెసిలే శంకర్ కూడా అందరితో కలిసి వెళ్లాడు.

క్లింటన్ పని చూసుకుని వెళ్లిపోయాడు.

శంకర్, మిగతా వారంతా మళ్లీ కాచిగూడ స్టేషన్‌కు వచ్చేశారు.

ఎవరి పనుల్లో వారు పడ్డారు. శంకర్ కూడా.

రాత్రి మేల్కొని, ఉదయాలు నిద్రపోయే జీవితాలు వారివి. అవి ఎప్పట్లాగే గడిచిపోయాయి. క్లింటన్ వెళ్లాక, ఈ భిక్షగాళ్లకో లీడర్ ఉన్నాడని ఎవరో చెబితే ఆ వెతుకులాటలో శంకర్ తగిలాడు.

ఆ నాటినుంచి అతడితో పరిచయం, స్నేహం.

ఎన్నో రకాల మనుషుల గురించి పరిచయం, స్నేహం.

అతడి ద్వారా విజయ పరిచయం.

నాగన్న పరిచయం.

మరికొందరు. ఇంకొందరు. ఇలా, పరిచయం పెరిగింది. స్నేహం గడిచింది.

'సామాన్యశాస్త్రం' శీర్షిక ద్వారా మొదట విజయను పరిచయం చేశాను.

ఆంధ్రజ్యోతి తిరిగి తెరిచాక వచ్చిన మొదటి సంచికలో ఆమె గురించి రాశాను.

తన జీవితం గురించి చెబుతూ, అకస్మాత్తుగా, తన భర్త తప్పతాగి కాలు రైలు కింద పెట్టిన విషయం చెప్పింది. 'మూడు కిలోమీటర్లపాటు ఆ కాలు ఒరుసుకుని ప్రయాణించింది'అని వివరించింది. ఆమె చెబుతుంటే, ఒళ్లు జలదరించింది.

అట్లా, దుఃఖం ఆమె జీవితాన్ని ఒరుసుకుంటూ ప్రవహించింది.

అచ్చయిన ఆ సంచికను తీసుకుని ఆఫీసు నుంచి నేరుగా స్టేషన్‌కు వెళ్లాను. అక్కడ భిక్షగాళ్లు విశ్రాంతి తీసుకునే సిమెంట్ చప్టాపై వారంతా కూచుంటే, నిలబడి చదివాను.

ఓ పాతికమంది భిక్షగాళ్ల మధ్యన జీవిత పఠనం. విని, కంటతడి పెట్టారు.

శంకర్ మటుకు మౌనంగా ఉన్నాడు.

ఆయన ఆమెకు అండగా ఉన్నాడు.

+++

విజయ, వారి పిల్లలు, అక్కడి మనుషులతో నా పరిచయం అలా గడిచింది.

శంకర్‌తో సంభాషణ నాటినుంచి మరింత పెరిగింది.

ఓ రోజు కాచిగూడ స్టేషన్ ఎదురు ఇరానీ హోటల్లో చాయ్ తాగుతున్నాం. 'ఈ మడిగను పదిసార్లు కొనేంత సంపాదించాను. పోగొట్టుకున్నాను కూడా' అన్నాడు శంకర్, నవ్వుతూనే.

'నరాల్లోని రక్తాన్ని, ఒంట్లోని కిడ్నీలను, మానాన్ని కూడా కడుపుతిప్పలు కోసం అమ్ముకునే జీవితాలు మావి. మగ ఆడా అన్న తేడా లేదు. ఇక్కడి జీవితాలే ఇంత. సంపాదనా, ఖర్చులకు ఇక్కడ లెక్కలేదు. ప్రాధాన్యతా లేదు.' అన్నాడు.

వారి వద్ద ధనం ఉంది. ధనం లేదు.

వారికి మతి ఉంది. మతి లేదు.

వారికి భయం ఉంది. భయం లేదు.

వారికి బతుకుంది. బతుకులేదు.

అన్నిటిని మించి, వీరంతా అనాధలు. అనాధలు కాదు.

వారికి కుటుంబం ఉంది. కుటుంబం లేదు.

ఉదాహరణకు విజయ.

ఆమెది ఒకసారి దెబ్బతిన్న జీవితం.

ఇక్కడ శంకర్ తోడయ్యాడు.

ఇప్పుడు శంకర్ లేడు.

ఆమె మరెక్కడికో వెళ్లింది.

ఆమెకు కుటుంబం ఉంది! కుటుంబం లేదు!

మరి శంకర్ ఏమయ్యాడు?

మాస్!

పదో తరగతి ఫెయిలైన ఏకైక కారణంతో అతడు ఇల్లు వదిలి వచ్చిన విషయం చెప్పినప్పుడు మొదట ఆశ్చర్యంగా అనిపించింది. ఆ తర్వాత తన చేతుల మీదుగా కొందరి కిడ్నీలు అమ్మేశానని చెప్పినప్పుడు మరింత ఆశ్చర్యపోయాను. 'ఇవి హత్యలు చేసిన చేతులు' అని చెప్పినప్పుడు మరింత ఆశ్చర్యపోయాను.

ఆ తర్వాత ఆశ్చర్యం లేదు.

అతడు చెప్పే విషయాలు కళ్లముందు కనపడేవే.

కాకపోతే ఎవరు చేసేవారో ఇదివరకు తెలియదు. ఇప్పుడు తెలుస్తోంది.

టెన్త్ ఫెయిలైతే శంకర్.

తండ్రి కోప్పడితే శంకర్.

యజమాని కూలి డబ్బులు ఇవ్వకపోతే- గల్లలోంచి రహస్యంగా డబ్బులు తీసుకుని- ఆ మరునాడు యజమాని అడుగుతాడనే భయంతో పారిపోతే- శంకర్.

+++

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=161**